GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా


సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

## మాస్క్ పెట్టుకోండి

### చైనా వైరస్ వ్యాప్తితో వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిక

**టి మీడియా, జనవరి 4,హైదరాబాద్ బ్యూరో:**



చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తితో అప్రమత్తమైన రాష్ట్రం – ఫ్లూ లక్షణాలు ఉన్న వారు మాస్కులు ధరించాలని సూచనచైనాలో హెచ్? ఎంపీవీ (హ్యూమన్ మెటానిమోవైరస్) వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్రం అప్రమత్తమైంది. ఈ మేరకు ఫ్లూ లక్షణాలు ఉన్న వారు మాస్కులు ధరించాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో హెచ్?ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని స్పష్టం చేసింది. కానీ జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది.

సంపుటి : 7 | సంచిక : 196 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 05-01-2025 | పేజీలు : 3

## ఎకరానికీ ఏటా

# రూ.12 వేలు రైతు భరోసా

- 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,
- కొత్త రేషన్ కార్డుల జారీ
- కేబినెట్ భేటీలో నిర్ణయం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**టి మీడియా, జనవరి 4,హైదరాబాద్ బ్యూరో::**

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది. సుమారు 3 గంటల పాటు జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మంత్రిమండలి సమావేశంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికి రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి ఎకరానికీ ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.వీటితో పాటు భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించనుంది. ఈ పథకం కింద ఏటా రూ.12 వేలు సాయం అందిస్తారు. వీటితో పాటు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ జరగనుంది . రాష్ట్ర రైతాంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని, వ్యవసాయాన్ని పండగ చేయాలని రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నాం. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించాలని నిర్ణయించాం.

ప్రస్తుతమున్న రూ.10వేల రైతు భరోసాను రూ.12వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ పథకానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంగా" నామకరణం చేస్తున్నాం. రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పథకాలు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి వివరించారు.

**ఇతర కేబినెట్ నిర్ణయాలు:**

పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు, కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదం.పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతలకు జైపాల్ రెడ్డి పేరు.పాలమూరు ప్రాజెక్టు ప్యాకేజీ–2 వ్యయం రూ.1,784 కోట్లకు పెంపు.పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్‌లో 588 కారణ్య నియామకాలకు ఆమోదం.56 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో వీలినానికి గ్రీన్‌సిగ్నల్.టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణ.ములుగు మున్సిపాలిటీకి క్యాబినెట్ ఆమోదంఅలాంటి వారికి రైతు భరోసా వర్తించదు : వ్యవసాయ యోగ్యం కాని భూములకు (మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్యఅవసరాలకు ఉపయోగించే భూములు, నాలా కన్వర్టెడ్ భూములు, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన భూములకు) రైతు భరోసా వర్తించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



### మహాకుంభాభిషేక మహోత్సవానికి సీఎంకు ఆహ్వానం..

**టి మీడియా, జనవరి 4,హైదరాబాద్ బ్యూరో:**

యాదగిరిగుట్ట లో ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు శ్రీ శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ స్వామి దివ్యస్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు.శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు కలిశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ సుదర్శన లక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురం మహాకుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికను సీఎం రేవంత్‌కు అందజేశారు.

### ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరిస్తాం

**-కమీషనర్ రంగనాథ్**



**టి మీడియా, జనవరి 4,హైదరాబాద్:** అక్రమ నిర్మాణాలకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం హైదరాబాద్ నగర ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయం ఉన్న బుద్ధ భవన్‌లో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, ఆ తర్వాత 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అయితే ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని సూచించారు. ఈ విషయంలో అనుమానాలు ఉంటే హైడ్రా కార్యాలయాన్ని సంప్రదించవచ్చని చెప్పారు. 040-29565758, 040-29560596 నెంబర్లకు ఫోన్ చేసి కూడా అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## ఘనంగా నేవీ విన్యాసాలు

### ఆసక్తిగా తిలకించిన సీఎం చంద్రబాబు

**టీ మీడియా, జనవరి 4, విశాఖ :**




సందర్శకులను హెలికాప్టర్ విన్యాసాలు, హాక్ యుద్ధవిమానాలు ఆకట్టుకున్నాయి. డోర్నియర్, బోయింగ్ విమాన విన్యాసాలతో నావికాదళం తన శక్తిని ప్రదర్శించింది. గాల్లో ఎగురుతున్న హెలికాప్టర్ నుంచి నేరుగా సముద్రంలోని పడవలోకి దిగిన సైనికులు ఉగ్రవాదుల లో బంధీలుగా ఉన్నవారిని సురక్షితంగా ఎలా రక్షిస్తారో ప్రదర్శించి చూపించారు. శత్రువుల ఆయిల్ రిగ్ నమూనాలను సైనికులు ఎలా ధ్వంసం చేస్తారో ప్రత్యక్షంగా చూపించడం ఎంతగానో ఆకట్టుకుంది. యుద్ధభూమిలో వేగంగా దూసుకుపోయే ట్యాంకర్లు భారీ పడవలు నేవీడే ప్రదర్శనలో పాల్గొని విన్యాసాలు చేశాయి. నేవీ బ్యాండ్ సంగీత ప్రదర్శనతో సందర్శకులు మంత్రముగ్దులయ్యారు. నావికుల విన్యాసాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు.ఈ పర్యటన చాలా సంతోషకరంగా ఉంది: అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. విశాఖకు ఎన్నోసార్లు వచ్చినా ఈ పర్యటన చాలా సంతోషకరంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. నావికాదళ విన్యాసాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నావికాదళానికి అభినందనలు తెలిపి, వారి ధైర్యానికి హ్యాట్సాఫ్ చెప్పారు. నావికాదళ క్రమశిక్షణ చూస్తే ఎంతో ముచ్చటేస్తుందన్న సీఎం, పాకిస్తాన్‌తో యుద్ధంలో విశాఖ నావికాదళం కీలకపాత్ర పోషించిందని గుర్తు చేసుకున్నారు. తన జీవితంలో విశాఖపట్నానికి ఎంతో ప్రాధాన్యం ఉందన్న సీఎం, హుద్‌హుద్ సమయంలో నేవీ సాయం మరువలేనిదని కొనియాడారు.ఎలాంటి ఆపద వచ్చినా సాయంలో నేవీ ముందుంటుందని, తుపాను సమయంలో మత్స్యకారులను కాపాడుతోందన్నారు. దేశరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధి కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఓషన్ ఎకానమీలో ఇంకా మనం ప్రవేశించలేదని తెలిపారు. ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశమని పేర్కొన్నారు. తూర్పునౌకాదళం విశాఖలో ఉండటం మన అదృష్టమన్న సీఎం, విశాఖపట్నం అంటేనే ఒక ప్రశాంతత అని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని: విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని అని, త్వరలోనే ఇక్కడకి మెట్రో రైలు వస్తుందని వెల్లడించారు. విశాఖ నాలెడ్జ్ హబ్‌గా, టూరిజం హబ్‌గా వర్ధిల్లనుందన్న సీఎం, మోదీ త్వరలో రైల్వేజోన్‌కు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. విశాఖకు త్వరలో మెట్రో రైలు కూడా రాబోతోందన్నారు.

## ఎస్టీ, ఎస్సీలను గత ప్రభుత్వాలు

# విస్మరించాయ్

## గ్రామీణ భారత్ మహోత్సవంలో మోదీ

**టి మీడియా, జనవరి 4,ఢిల్లీ :**



దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన 'గ్రామీణ భారత మహోత్సవం 2025' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. వెనకబడిన వర్గాలైన ఓబీసీ, ఎస్టీ, ఎస్సీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అందుకే గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయని అన్నారు. దీనితో సహజంగానే పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య ఉన్న అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు.

**మా పాలన సూపర్?!**

దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని ప్రధాని చెప్పారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని ప్రధాని పేర్కొన్నారు.

**కొవిడ్‌ను ఎదుర్కొన్నాం!**

కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందని మోదీ అన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతు న్నారన్నారు.

**మౌలిక సదుపాయాల కల్పన**

పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పీఎం–కిసాన్ పథకం కింద కేంద్రం రైతులకు రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

## పోలవరంతో భద్రాచలానికి ముప్పు

### అధ్యయనానికి సీఎం రేవంత్ ఆదేశం

**టి మీడియా, జనవరి 4,హైదరాబాద్ బ్యూరో::**



ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఇవాళ ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు.2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు సీఎంకు నీటిపారుదలశాఖ అధికారులు వివరించారు. ఈ మేరకు పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టుపై ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎంకు రేవంత్?రెడ్డికి అధికారులు చెప్పారు.బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలను తెలపాలి : బనకచర్లపై ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు పోలవరం, అమరావతి నిర్మాణ పనులపై దృష్టి పెట్టారు. ఈ మేరకు ఆగస్టు 2024లో పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు సహకారం అందించాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరారు. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్? అధికారులను ఆదేశించారు.

## కేజ్రీవాల్‌పై బీజేపీ మాజీ ఎంపీ పోటీ

### 29 మంది అభ్యర్థులతో ఫస్ట్ లిస్ట్ రిలీజ్

**టి మీడియా, జనవరి 4,ఢిల్లీ :**



దేశ రాజధాని దిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ రాజకీయ వేడి మాత్రం రాజుకుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తున్నాయి. తాజాగా బీజేపీ దిల్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. న్యూదిల్లీ స్థానంలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీని బీజేపీ బరిలో దింపింది.తొలి జాబితాలో 29 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. న్యూదిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ పర్వేశ్‌వర్మ పేరును ఖరారు చేసింది. ఇదే స్థానం నుంచి ఆప్ నేత కేజ్రీవాల్ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కూడా ఈ స్థానానికి మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ పేరును ప్రకటించింది. దీంతో ఈసారి ఎన్నికల్లో న్యూదిల్లీ నియోజకవర్గ పోరు ఆసక్తికరంగా మారింది.దిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేశ్ వర్మ 2014 నుంచి 2024 వరకు పశ్చిమ దిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈయన రికార్డు స్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దిల్లీ చరిత్రలో ఓ లోక్‌సభ అభ్యర్థి సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే కావడం విశేషం.ఇక, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీకి పోటీగా కల్కాజీ స్థానం నుంచి మరో మాజీ ఎంపీ రమేశ్ బిధూడీని నిలబెట్టింది. ఇటీవలే ఆమ్‌ఆద్మీ పార్టీ నుంచి బీజేపీలో చేరిన మాజీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈ ఎన్నికల్లో టికెట్ దక్కింది. బిజ్వాసన్ నుంచి ఆయన పోటీ చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది. దిల్లీ కాంగ్రెస్ మాజీ చీఫ్ అరవింద్ సింగ్లీ లవ్లీ కూడా గతేడాది కమలదళంలో చేరగా, తాజా జాబితాలో గాంధీనగర్ స్థానం నుంచి నిలబెట్టింది.



## లోయలో పడ్డ వాహనం

- నలుగురు సైనికుల మృతి

**టీ మీడియా, జనవరి 4, బందిపొరా:**

జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు సైనికులు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. పహారా కాసేందుకు వెళ్తున్న ఓ సైనిక వాహనం బందిపొరాలోని వులార్ వ్యూపాయింట్ వద్ద అదుపుతప్పి లోయలోకి పడిపోయింది.ఈ ఘటనలో నలుగురు సైనికులు మృత్యువాత పడగా.. మరొకరికి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలిలోనే ఇద్దరు జవాన్లు మృతి చెందగా.. క్షతగాత్రులను బందిపొరా జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు శ్రీనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు.వారం రోజుల క్రితం పూంఛ్ జిల్లాలోనూ ఇదే తరహా ప్రమాదం జరిగింది. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం గరోవా ప్రాంతంలోని 300 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంచు ఎక్కువగా కురుస్తుండటం వల్ల రోడ్డును అంచనా వేయలేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్



**టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :**
ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా భావించి అరికట్టేందుకు కృషిచేయాలని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం మధ్యాహ్నం రోడ్డు భద్రత మాసోత్సవాల పై హైదారాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సర రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేదని, రోడ్డు భద్రతా పై అత్యంత ప్రాధాన్యత దృష్ట్యా దీనిని రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని స్కూల్, కళాశాలల్లో ట్రాఫిక్ ట్రాక్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మాట్లాడుతూ చాలా మందికి ట్రాఫిక్ రూల్స్ తెలియవని అడ్డదిడ్డంగా వాహనాలు నడపటం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రతిరోజూ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అందువల్ల ప్రమాదాల నివారణకు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించటం, ర్యాలీలు ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కళాశాలకు, పాఠశాలల్లో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించేందుకు ప్రాంతాల వారీగా లింక్ ఏర్పాటు చేసి అక్కడి ప్రజలు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 కు సమాచారం ఇవ్వడం, దగ్గరలోని ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించడం పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత మాసొత్సవాలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు. బ్లాక్ స్పాట్ గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, విద్యాలయాల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

నిబంధనలు పాటించని వాహన దారుల పై జరిమానాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనపై పరిమితికి మించి ప్రయాణం చేయడం, రాంగ్ రోడ్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని, ర్యాష్ డ్రైవింగ్ చేసేవాళ్లను గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్.టి. ఒ మానస, పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య, రోడ్లు భవనాలు డి. ఈ సీతారామాంజనేయులు, ఎన్.ఐ.సి. ఐ.ఆర్.ఎ.డి. నుండి మురళీ కృష్ణ, డి.యం ఆర్టీసీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల వేలం

- దశల వారీగా విక్రయించడానికి ప్రభుత్వం నిర్ణయం
- తొలి దశలో 760 ఫ్లాట్లు కి అనుమతి



**టి మీడియా, జనవరి 4,హైదరాబాద్ బ్యూరో :**
రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు, టవర్స్, ఖాళీ స్థలాల విక్రయానికి రంగం సిద్ధం అవుతోంది. దశల వారీగా వాటిని విక్రయించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. తొలిదశలో గ్రేటర్ పరిధిలో నివాసానికి సిద్ధంగా ఉన్న 760 ఫ్లాట్లను విక్రయించాలని భావించారు. అందుకు అధికారులు రూపొందించిన దస్త్రానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అనుమతి ఇచ్చింది. అయితే తొలుత బండ్లగూడలో 159, పోచారంలో 601 ఫ్లాట్లను వేలం వేయాలని నిర్ణయించారు.రెండో దశలో నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయిన బహుళ అంతస్తుల అపార్టుమెంట్లను అమ్మనున్నారు. పోచారం, గాజులరామారం, జవహర్‌నగర్‌లో 28 టవర్స్‌లోని పెద్ద సంఖ్యలో ఫ్లాట్లు అసంపూర్తిగా మిగిలి ఉన్నాయి. వాటిని వేలం ద్వారా బిల్డర్స్‌కు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. సిద్ధంగా ఉన్న ఫ్లాట్ల విక్రయ ప్రక్రియ పూర్తైన తరవాత టవర్స్ వేలం వేయాలని ప్రభుత్వం యోచనలో ఉంది.విక్రయాల ద్వారా రూ.800 కోట్లు అంచనా : ఈ రెండు దశల విక్రయాలతో ఆదాయం రూ.800 కోట్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. బండ్లగూడలోని 159 ఫ్లాట్ల ద్వారా రూ.30 కోట్లు, పోచారంలోని 601 ఫ్లాట్ల ద్వారా రూ.98 కోట్లు గడించవచ్చని సర్కారుకు పంపిన ప్రతిపాదనల్లో తెలిపారు. అసంపూర్తిగా ఉన్న టవర్స్ విక్రయం ద్వారా మరో రూ637 కోట్లు పొందవచ్చని అనుకుంటున్నారు.బిల్డర్స్‌కు అప్పగించే యోచనలో ప్రభుత్వం : రాజీవ్ స్వగృహ పథకం కింద అపార్ట్‌మెంట్లు, వ్యక్తిగత ఇళ్లు, ఖాళీ స్థలాలు పెద్ద సంఖ్యలో ఉంటున్నాయి. సుమారు ఏడాదిన్నర కిందట ఒకదఫా అమ్మగా సుమారు రూ.1,800 కోట్ల వరకు ఆదాయం ప్రభుత్వానికి లభించింది. అసంపూర్తిగా ఉన్న అపార్ట్‌మెంట్స్(టవర్స్)ను పూర్తి చేసి విక్రయించుకునేందుకు ముందుకు వచ్చే బిల్డర్స్‌కు మాత్రమే వేలంలో అప్పగించాలని నిర్ణయించారు. రాజీవ్ స్వగృహ పరిధిలో ఉన్న అన్ని ఫ్లాట్ల ద్వారా సుమారు రూ.2,500 కోట్ల వరకు ఆదాయాన్ని ఆర్జించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. తొలి విడతలో వేలం ప్రక్రియను వచ్చే నెలలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి డబ్బులు : అప్పటి ప్రభుత్వం రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఇళ్ల నిర్మాణంతో పాటు ప్లాట్ల విక్రయం చేపట్టాలని నిర్ణయించి భూములను బదలాయించింది. అనంతరం పలు నిర్మాణాలు చేపట్టి అమ్మింది. అప్పట్లో పెద్ద మొత్తంలో ఇళ్లు, స్థలాలు మిగిలిపోయాయి. ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టింది. ఈ పథకం అమలుకు నిధులను సమకూర్చుకునేందుకు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆస్తులను విక్రయించాలనుకుంటుంది. ఈ నేపథ్యంలో స్థలాల, నిర్మాణాల ఎలా ఉన్నాయో అధ్యయనం చేసేందుకు మూడు ఉన్నతస్థాయి కమిటీలను నియమించింది. ఆయా కమిటీలు ఇటీవల ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చాయి. వాటిపై సమీక్షించిన అనంతరం దశల వారీగా విక్రయాలు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**టీ మీడియా, డిసెంబర్ 4, ఆత్మకూరు :**
ఆత్మకూరు మండలంలోని, మల్లాపురం శ్రీ.వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కి ఈ రోజు ఉదయం 108 కళాశాల తో కాలువ నుంచి నీరు తెచ్చి అభిషేకం కావించడం జరిగింది. అంజనేయ స్వామికి వెంకటేశ్వర స్వామికి అభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకొని, మల్లాపుర మహిళ భక్తులు గుడి నుండి ఆత్మకూరు వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే ని కోరగా త్వరలోనే కచ్చితంగా రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి పుర సభ్యులు మండ్ల రామకృష్ణ, నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు పరమేష్ నల్గొండ శీను, తులసిరాజ్ రహమతుల్లా, మహేశ్వర్ రెడ్డి, మనీ వర్ధన్ రెడ్డి, నరసింహ మిలిటరీ శివ కార్యకర్తలు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే



**టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డు వెంగళరావు కాలనీలో గత కొంతకాలంగా నీటి సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అట్టి విషయాన్ని ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి తెలుపగా వారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి నీటి సమస్యను తెలియజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి ఎమ్మెల్యే నిధులతో బోర్ వెల్ పంపించి బోర్ వేయించడం జరిగింది. బోర్ లో సంపూర్ణంగా నీళ్లు రావడం జరిగింది. వెంటనే స్పందించి నీటి కొరత తీర్చిన ఎమ్మెల్యేకి వెంగళరావు కాలనీ వాసులు కోట్ల రవి సంతోషం వ్యక్తం చేస్తూ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్స్ నక్క రాములు, వినోద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దివాకర్ యాదవ్, పిట్టల శ్రీను, జి సంగాకర హరి శంకర్, రమేష్ , రిటైర్డ్ ఎంప్లాయిస్ మహిళలు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలలో పైరవీలకు ఆస్కారం ఇవ్వద్దు

**టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో పైరవీలకు ఆస్కారం ఇవ్వవద్దని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గ్రామాల్లో ఇప్పటికే పేదలకు సొంత ఇంటి కల నెర వేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయుటకు సర్వేలను ముమ్మరం చేసింది.అధికారులు పారదర్శకంగా నిరుపేదలకు అందవలసిన పథకాలను ప్రజలకు అందించే విధంగా ముందుకు సాగాలని కోరారు.విద్యావ్యవస్థలో ప్రైవేటు ఉపాధ్యాయులు కూడా ఒక భాగమే ప్రభుత్వం నుంచి అందించే సత్కారాలు పురస్కారాలు ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా అందే విధంగా చూడాలని కోరారు. వనపర్తి పట్టణంలో సీఎం కప్ పేరిట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణ సుందరీకరణకు లక్షల రూపాయలు వేచి%శీ%చినట్లు కౌన్సిల్ తీర్మానంలో ఉంచారని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుస్తుంది. క్రీడా ప్రాంగణ సుందరీకరణకు లక్షల రూపాయలు వేచిస్తే రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులకు కనీసం క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలు ఎందుకు అందజేయ లేక పోయారని ప్రశ్నించారు.
సీఎం కప్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రభుత్వంతో సహాయ సహకారాలు అదే విధంగా చర్యలు చేపట్టాలి. సీఎం కప్ క్రీడల ద్వారా లబ్ధి పొందింది ఎవరు?
ఇతర జిల్లాల్లో క్రీడా దుస్తులను ఏర్పాటు చేశారు మరి మన జిల్లాలో ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అందవలసిన 28 రకాల కిట్లు బెడ్లు, దుప్పట్లు రగ్గులు, తక్షణమే అందజేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెనూ బోర్డు ప్రకారం అందవలసిన భోజనాన్ని అందించే విధంగా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని కోరారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు ఏర్పాటు చేయని పాఠశాలలను గుర్తించాలి. (ఎస్ఎస్ఏ )సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విద్యావ్యవస్థ పై ప్రభావం




## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

**టీ మీడియా, డిసెంబర్ 4, ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన మహిళకు ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో చేపల వాహనాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. మహిళా సాధికారతకు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రెండు రోజుల క్రితం శివయ్య రేవంత్ రెడ్డి ఈ సంచార వాహనాలను ప్రారంభించాడని ఇంకా అవసరమైన వారు తీసుకొని తమ కుటుంబాలను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు.



## ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి

**టీ మీడియా, డిసెంబర్ 4 ,దేవరకద్ర:**
దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ సమీపంలోని మినీ ఇండోర్ స్టేడియంలో అధికారులు, మండలం లోని వివిధ గ్రామ ప్రజలతో ముఖాముఖి, సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తేవడంతో అట్టి సమస్యలపై అధికారులతో చర్చించి, పలు సమస్యలను తక్షణం పరిష్కరించి, మిగతా సమస్యలను నోటిపై చేసుకున్న ఎమ్మెల్యే జియంఆర్. అనంతరం భూత్పూర్ మండల కేంద్రానికి సంబంధించిన మహిళలకు కళ్యాణ్ లక్ష్మి షాయము వరకు చెక్కులు అందజేశారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ లకు నూతన సంవత్సరం సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పుష్ప గుచ్చం ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండలం అధ్యక్షులు రాములు యాదవ్, అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, శ్రీరంగాపురం మండలం ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, శ్రీరంగాపురం పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవింద్ పాల్గొనడం జరిగింది.

# సమస్యల పై మున్సిపల్ కార్మికుల ధర్నా




**టీ మీడియా ,డిసెంబర్ 4, మక్తల్ :**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి గోవింద్ రాజ్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ లు మరియు మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అనేక సంవత్సరాల నుండి కార్మికులు పనిచేస్తున్నప్పటికీ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు శ్రమకు తగ్గ కనీస వేతనాలు అమలు చేయకుండా పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం తత్సరం చేస్తున్నదని విమర్శించారు కార్మికులు కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేకమంది మరణిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు కు పిఆర్సి లలో నిర్ణయించిన మినిమం బేసిక్ పే కనీస వేతనాలు చెల్లిస్తున్న ఆనవైతి ఉందని గత ప్రభుత్వం జీవో నెంబర్ 60 ప్రకటించినప్పటికీ జీవో లో పేర్కొన్న కేటగిరీల వారీగా వేతనాలు మున్సిపల్ కార్మికులకు 11 పి ఆర్ సి నిర్ణయించిన కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మక్తల్ పట్టణ మున్సిపల్ అధికారికి వినపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కక్రెమ్ కృష్ణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు, సయ్యద్ జాకీర్ హుస్సేన్ పట్టణ మున్సిపల్ అధ్యక్షులు, టీ మూర్తి, వెంకటగిరి, మారెప్ప, జి కురుమూర్తి రాఘవరెడ్డి, అమర్, అనిత, పి రాజు, ఆనంద్ కుమార్, షరీఫ్,, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## చర్లపల్లి టెర్మినల్ ఓపెనింగ్‌కు సర్వం సిద్ధం

- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీచే ప్రారంభం

**టి మీడియా, జనవరి 4,హైదరాబాద్ బ్యూరో:**
వెల్ కం టు చర్లపల్లి రైల్వే స్టేషన్...యస్..చర్లపల్లి రైల్వే టెర్మినల్ సిద్ధమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం (జనవరి 6 వ తేదీన) వర్చువల్ గా ప్రారంభించనున్నారు. దాదాపు వంద ఏళ్ళ తరవాత భాగ్యనగరం లో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి వచ్చింది.అన్ని పనులు పూర్తి చేసుకొనీ ప్రజలకి ఆదుబాటులోకి వచ్చేందుకు సిద్ధం అయింది చర్లపల్లి రైల్వే స్టేషన్.జంట నగరలో రైళ్లు ప్రధానంగా మూడు ప్రధానటెర్మినల్స్ అయిన సికింద్రాబాద్, హైదరాబాద్మ రియుకాచిగూడద్వారా సేవలుఅందిస్తున్నాయి. నగరంలో రోజురోజుకూ ఎరుగుతున్నరద్దీ, అవసరాలను తీర్చడానికి,సిటీ శివారు లో చర్లపల్లి రైల్వేస్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు రైల్వే అధికారులు. 430 కోట్ల రూపాయల తో విశాలంగా, ఆధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేశారు.పూర్తి గా ఎయిర్ పోర్ట్ తరాల లుక్ తో ఈ సోమవారం నుండి ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతుంది కొత్త టెర్మినల్.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు ట్రాఫిక్ భారం తగ్గనుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి లో ఇప్పుడు 25 జతల రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. డిల్లి,మద్రాస్, కొలకత్తా,వైజాగ్ వైపు వెళ్లె ట్రైన్ లు చర్ల పల్లి నుండి నడవనున్నాయి.ఇక ఈ కొత్త టెర్మినల్ రాక తో సికింద్రబాద్,నాంపల్లి,కాచిగూడ స్టేషన్ ల పై ఒత్తిడి తగ్గనుంది. ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మ్మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.కాగా ప్రధానిమోడీ వర్చువల్ గా ఈ చర్లపల్లి రైల్వే టర్మినల్ ను ప్రారంభిస్తారు. ఇదే సమయంలో చర్లపల్లిలో జరిగే ప్రారంభోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొంటారు.

# పెద్దమ్మ గుడి నిర్మాణం చేయాలి

- కోటి యాభై లక్షలు అవుతాయనిఅంచనా



**టీ మీడియా, డిసెంబర్ 4 ,ఆత్మకూరు:**
ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ గుడి ఖర్చు అంచనా కోటి యాభై లక్షలు అవుతాయని తిరుపతి నుండి విచ్చేసిన స్థపతి శిల్పుల అంచనా వేశారు. ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ గుడి స్థలాన్ని పరిశీలించిన తిరుపతి నుండి ఆత్మకూరు పట్టణానికి చేరుకున్న స్థపతి అనుమేష్, ఆచారి వేంకటేశ్వర శర్మ, ఆత్మకూరు వాసి రమాకాంత్, ఆద్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. పెద్దమ్మ గుడి స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆత్మకూరు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని గుడి నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన మెటీరియల్, వాటి ఖర్చులను పెద్దమ్మ గుడి నిర్మాణ కమిటి పెద్దలకు వివరించారు.అందులో భాగంగా గర్భ గుడిలో అమ్మవారి విగ్రహం ధ్వజస్థంభం గుడి నిర్మాణం చేపట్టేందుకు వీరి ఆద్వర్యంలో అంచనా వేయడం జరిగింది.గుడి పూర్తి నిర్మాణం అందులో గర్భాలయంలో అమ్మవారి విగ్రహంకు 51, లక్షలు గర్భాలయంకు కేటాయించగా, డిజైనింగ్ 16 లక్షలు, 36 అడుగులు ధ్వజస్థంభానికి 4 లక్షల 80 వేలు మరియు సింహ వాహనం కోసం 75 వేలు. బలిపీఠం కోసం 9500 దాదాపు గుడి పూర్తి నిర్మాణం 72 లక్షల 69 వేలకు పైగా ఖర్చు అవుతుందని శిల్పులు పెద్దమ్మ కమిటి పెద్దలకు వివరించారు. ప్రత్యేక ఖ ర్చులు సిమెంట్ వివిధ పనుల నిమిత్తం కర్చులతో కలపి నిర్మాణం పూర్తి దశకు చేరుకునేందుకు దాదాపు కోటి ఇరవై నుండి కోటి యాభై లక్షల ఖర్చు అవుతున్నట్టు పెద్దమ్మ ఆలయ కమిటి పెద్దలు అంచనా వేసారు.అనంతరం మాజీ ఎంపీపి శ్రీధర్ గౌడ్, మాట్లాడుతూ గుడి నిర్మాణం చేపట్టేందుకు దాదాపు ఒక కోటి యాభై లక్షల ఖర్చు అవుతుందని. కాబట్టి ఆత్మకూరు పట్టణ ప్రజలు మరియు వర్తక వ్యాపార సంఘాలు వివిధ కుల సంఘాలు ప్రతీ ఒక్కరూ గుడి నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలనీ మీడియా పరంగా ప్రజలకు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి శ్రీధర్ గౌడ్, రవికుమార్ యాదవ్, బంగారు భాస్కర్, కుర్ణి రవికాంత్,రిటైర్డు టీచర్ మాకం సత్యం, అక్షర స్కూల్ అధినేత నాగేష్, మేస్త్రి బాలస్వామి, ఆనంద్, జిందే శ్రీనివాసులు,గోపాల్ యాదవ్, వెంకట్ రాములు, వాటర్ బాలకృష్ణ, మాల రఘు, ఎంగలి రజనీకాంత్, ఎంగలి రవీంద్ర, అశ్విన్ కుమార్, కురుమూర్తి, సూరి ఆత్మకూరు పట్టణ ప్రజలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముగియనున్న మున్సిపల్ పాలకవర్గ పదవీ కాలం

- ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆశావహులు
- పార్టీ ఫిరాయించిన కౌన్సిలర్లు




**టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :** మున్సిపల్ పాలకవర్గ పదవీ కాలం కొద్ది రోజుల్లో ముగియనుంది. ఎన్నికైన కౌన్సిలర్లు కొందరు పనులు చేయకపోవడంతో వారిపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఏర్పడింది. ఎన్నికైన కౌన్సిలర్లు పలు వార్డులలో ప్రజలను పట్టించుకోలేదు అనే కోపంతో వారిపైన పూర్తి అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరు కౌన్సిలర్లు గెలిచిన కాలాన్ని మొత్తం ఇసుక దందాలకు , సెటిల్మెంట్లకు, పైరవీలకు , వ్యక్తిగత పనులకు ఉపయోగించుకున్నారు తప్ప వాడ అభివృద్ధికి గెలిపించిన ప్రజలకు చేసిందేమీ లేదని కొన్ని వార్డులలో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఉన్న 32 వార్డు కౌన్సిల్ సభ్యులపై ప్రజల్లో పూర్తి అసహనం వ్యక్తం చేస్తున్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొన్ని పనులు నేటికీ పూర్తి కాలేదు. జిల్లా పరిధిలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ యార్డ్ నేటికీ అసంపూర్తిగా మిగిలిపోయి ప్రారంభానికి నోచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏర్పడిన మున్సిపల్ కౌన్సిల్ సభ్యులుగాని, చైర్మన్ కానీ ఒక్కరోజు కూడా అసంపూర్తిగా ఉన్న మార్కెట్ ను సందర్శించలేదు. నేటికి కొన్ని వార్డులలో సరైన మురికి కాలువలు, సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, కమిటీ హాలు, ఫంక్షన్ హాల్, పార్కు వంటివి లేకపోవడంతో వార్డు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొందరు కౌన్సిలర్లు వచ్చే ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు. తమ పదవీ కాలంలో వచ్చిన వ్యతిరేకతను లేకుండా చేసుకునేందుకు ప్రయత్నాలు కూడా కొనసాగిస్తున్నారు. కొందరైతే తమ వార్డులలో గెలిచిన ఏ రోజు కూడా ప్రజలను పట్టించుకోని వాళ్ల పనులు చేసిన పాపాన పోలేదు కావున వచ్చే ఎలక్షన్లో ఎలాగో గెలవలేమని తెలిసి పక్క వార్డులలోకి చూస్తున్నారు. కొందరైతే ఇప్పుడే పక్కవార్డులలో తమ చెంచాలను దింపి మరి వారి బాగోగులను అడిగి తెలుసు కుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి కాగానే మున్సిపల్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉండడంతో నేతలు సిద్ధమవుతున్నారు. ఎన్నికల రిజర్వేషన్లు కూడా మారుతుండడంతో తమకు కలిసి వస్తుందని ఎక్కువ మంది కౌన్సిలర్లు భావిస్తున్నారు. ఈసారి కాంగ్రెస్, బీజేపీ పార్టీ అన్ని మున్సిపాలిటీల్లో కౌన్సిలర్, చైర్మన్ స్థానాలను కైవసం చేసుకోవాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నాయి. చాలామంది ఆశావహులు అధికార పార్టీ నుంచి టికెట్ తీసుకొచ్చుకునే ప్రయత్నాలు ఇప్పటికే ముమ్మరం చేశారు. వనపర్తి జిల్లాలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం కొద్ది రోజుల్లోనే ముగియనున్నది. చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు కౌన్సిలర్ల ఐదేళ్ల పదవీ కాలం పూర్తవడంతో మరోసారి పోటీకి నేతలు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో మున్సిపాలిటీల పరిధిలో బీఆర్ఎస్ కు సంబంధించిన వారే చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.వనపర్తి జిల్లాలో పలు మున్సిపాలిటీల్లో మహిళలే చైర్మన్లుగా ఉన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపాలిటీల్లో చైర్మన్ స్థానాలను కైవసం చేసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో చాలా మంది ఆశావహులు అధికార పార్టీ నుంచి టికెట్ తీసుకొచ్చుకునే ప్రయత్నాలు ఇప్పటికే ముమ్మరం చేశారు.

కొన్ని సంవత్సరాల నుంచి మున్సిపాలిటీ అస్తవ్యస్తంగా తయారైంది. మా వార్డులో ఏమాత్రం పని జరగలేదు కొన్ని వార్డులలోని ప్రజలు వాపోతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి మున్సిపాలిటీలో కొందరు అక్రమ వసూళ్లలకు పాల్పడ్డారని అపవాదును మూట కట్టుకున్న కొందరు కౌన్సిలర్లు వచ్చే ఎన్నికల్లో ఎంతైనా ఖర్చు చేసి మళ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. కొంతమంది ముందస్తు గానే అధికార పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగేళ్లు ఉండడం వల్ల ఆ పార్టీ నుంచి ఎన్నికైతే తమకు కలిసి వస్తుందని భావిస్తున్నారు. పూర్తి స్థాయిలో ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వ హించనుంది.



అ తర్వాత మున్సిపల్ ఎన్నికలను నిర్వహించనుండడంతో ఈ ప్రజాప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రతిపక్ష కౌన్సిలర్లు కూడా అప్పటి అధికార పార్టీ నేతలతో సంబంధాలను కొనసాగిస్తూ పనులను పూర్తి చేసుకున్నారు. సంవత్సరం కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి మున్సిపాలిటీ లోని కౌన్సిలర్లు కూడా అ పార్టీలో చేరారు. ఇప్పటికే కొన్ని మున్సిపాలిటీలను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంది. కీలకమైన సభ్యులు కూడా ఆ పార్టీలోనే చేరి పనులను చక్కబెట్టుకుంటున్నారు. ఐదేళ్ల పదవీ కాలం పూర్తవడంతో చివరి కొద్దిరోజులే అవకాశం ఉండడంతో వీలైనంత పనులను చక్కబెట్టుకునేందుకు. సిద్ధమవుతున్నారు.



## ఎదురుచూస్తున్న యువత

తమ వార్డులలో గడిచిన కౌన్సిలర్లు ఎలాంటి పనులు చేయడం లేదు మా వార్డులో ఈసారి నేను గెలిచి మా వాడును అభివృద్ధి చేసుకోవాలనిఎలక్షన్ ల కోసం ఎదురు చూస్తున్న యువత. ఏ పార్టీ నుంచి అయినా సరే టికెట్ తెచ్చుకొని పోటీలో గెలవాలని చూస్తున్నారు. ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగానైనా సరే పోటీ చేసి తమ సత్తా ఏంటో నిరూపించుకోవాలని యువత చూస్తున్నారు. గత ఎన్నికల్లో తక్కువ ఓట్లతో ఓడిపోయిన అభ్యర్థులు ఈసారి గెలిచిన కౌన్సిలర్ల పై ఉన్న వ్యతిరేకతతో తిరిగి మాకే ఓట్లు వేస్తారని ధీమాతో ఈసారి బరిలో నిలవాలని చూస్తున్నారు. ప్రజలు పాతవారికి అవకాశం ఇస్తారా లేక తిరిగి కొత్త వారికి అవకాశం ఇస్తారా వేచి చూడాలి.



# బాణసంచా పరిశ్రమలో పేలుడు

- ఆరుగురు మృతి

**టి మీడియా, జనవరి 4,చెన్నై :** తమిళనాడులో బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించిన ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. పేలుడు ధాటికి కర్మాగార భవనంలోని కొన్ని గదులు పూర్తిగా ధ్వంసమయ్యాయి.విరుద్‌నగర్‌లోని సాయినాథ్ బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం ఉదయం ఒక్కసారిగా పేలుడు సంభవించింది. చుట్టుపక్కల ఒకటిన్నర కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్ధాలు వినిపించాయి.నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. ఆ గదుల్లో ఉన్న ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, పలువురు గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందిన వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. శిథిలాల కింద ఉన్న మృతదేహాలను స్వాధీనం చేసుకుని శవ పరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రసాయనాలను కలిపే ప్రక్రియలో పేలుడు సంభవించి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.సాయినాథ్ ఫైర్ వర్క్స్ పేరుతో బాలాజీ అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీని నడుపుతున్నాడు. నిర్లక్ష్యం, సరైన భద్రత లేకుండా కార్మికులను పనిలో పెట్టుకున్నందుకు ఫ్యాక్టరీ యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాలాజీ, శశిబాలన్, మేనేజర్ దాస్? ప్రకాశ్? సహా నలుగురిపై 5 సెక్షన్ల కింద కేసు నమోదైంది. మరోవైపు, ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల, గాయపడిన వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించారు.

# సీఎంఆర్ కాలేజీ తరహాలోనే మరో ఘటన

- ఆందోళనకు దిగిన విద్యార్థినులు




**టీ మీడియా, జనవరి 4, మహబూబ్‌నగర్ :** పాలిటెక్నిక్ కళాశాల వద్ద విద్యార్థినుల ఆందోళన – విద్యార్థినుల స్నానాల గదుల వద్ద ఫోన్‌తో వీడియోలు తీశారని ఆరోపణ: స్నానాల గదిలో తమ వీడియోలు తీశారంటూ మేడ్చల్ సీఎంఆర్ ఐటీ క్యాంపస్ విద్యార్థినుల ఆందోళన మరువక ముందే మహబూబ్‌నగర్?లోని పాలిటెక్నిక్ కళాశాలలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే,గతంలోనూ వీడియోలు తీశారు : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని బాలికల స్నానాల గదుల గోడపై మొబైల్ కెమెరాల ఘటన కలకలం రేపింది. దీంతో తమకు రక్షణ కల్పించాలని విద్యార్థినులు ఆందోళనకు దిగారు. పరీక్ష రాసేందుకు కళాశాలకు వచ్చిన ఓ విద్యార్థి బాలికల స్నానాల గదుల గోడపై మొబైల్ ఫోన్?ను ఉంచి వీడియోలు చిత్రీకరించాడని విద్యార్థినిలు అంటున్నారు. దీన్ని గమనించిన ఓ విద్యార్థిని విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకుపోయింది. కానీ ప్రిన్సిపల్?కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని వారు ఆరోపించారు. దీంతో కళాశాల వద్ద విద్యార్థినులు ఆందోళనకు దిగారు.విషయం తెలుసుకున్న ఏబీవీపీ విద్యార్థులు సైతం కళాశాలలో ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. విద్యార్థినులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, నిందితుడిని అరెస్ట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. కాలేజీలో ఆందోళన సమాచారం తెలుసుకున్న పోలీసులు కళాశాలకు చేరుకున్నారు. అనంతరం పోలీసులు విచారణ చేపట్టారు. విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించి నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్?కు తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలిస్తామని డీఎస్పీ వెంకటేశ్వర్లు హామీ ఇవ్వటంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. గతంలోనూ ఇలాంటి ఘటన జరిగిందని విద్యార్థులు చెప్పడం జరిగిందని, పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని వివరించారు.పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నాం. విద్యార్థునిల నుంచి ఫిర్యాదు తీసుకొని నిందితుడిపై కేసు నమోదు చేస్తాం. ప్రిన్సిపల్?పై కూడా విచారణ చేపడతాం. గతంలోనూ కూడా ఇలాంటి ఘటనే జరిగిందని విద్యార్థినిలు అంటున్నారు. మా దృష్టికి రాలేదు. ఆ విషయంపై కూడా విచారణ చేస్తాం. కళాశాల విషయం కాబట్టి ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. ఫోన్?లో వీడియోలు ఉన్నాయో లేవో మాకు తెలీదు. అది మహిళా పోలీసులు చూసి చెప్తారు.( వెంకటేశ్వర్లు, మహబూబ్‌నగర్ డీఎస్పీ).



# జగనే మారాలట

## -అలా అయితేనే వైసీపీకి పూర్వవైభవం

**టి మీడియా, జనవరి 4,అమరావతి:** ఏపీలో వైసీపీ పూర్వవైభవం సాధించాలంటే ఏం చేయాలి? దీని కోసం పార్టీ అధినేత జగన్ చేయాల్సిందేంటి? వైసీపీ శ్రేణుల్లో ఇప్పుడు ఇదే అంశంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఏపీలో ఎన్నికల ఫలితాలు వైసీపీ శ్రేణులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేశాయి. ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలో రాజకీయ పరిణామాలు పూర్తిగా మారిపోయాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పటికే పార్టీకి బలంగా భావించిన పలువురు ఎమ్మెల్సీలు,రాజ్యసభ సభ్యులు ఒక్కొక్కరు వైసీపీని వీడారు. మరికొందరు వీడుతున్నారు. పోతూపోతూ జగన్ వైఖరే తాము పార్టీని వీడేందుకు కారణమంటూ నిందిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో పార్టీ భవిష్యత్ ఏంటని వైసీపీ వర్గాల్లో పెద్ద చర్చ నడుస్తోంది.ఎన్నికల్లో ఓటమితో ఢీలాపడ్డ వైసీపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపేందుకు జగన్ పెద్ద కసరత్తును ఇప్పటికే ప్రారంభించారు. పార్టీలో పెద్ద ఎత్తున ప్రక్షాళన చేపట్టారు. కేంద్ర కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా కార్యాలయాల వరకు నాయకత్వం మార్పు చేపట్టారు. జిల్లా అధ్యక్షులు నుంచి నియోజకవర్గ ఇంఛార్జ్‌ల వరకు అవసరం అనుకున్న ప్రతి చోటా కొత్త వారిని నియమించారు. చివరకు పార్టీ అనుబంధ విభాగాలకు సైతం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియామకం చేపట్టారు.

### సొంత పార్టీ నేతల అసంతృప్తి

వైసిపి భవిష్యత్తుపై కొత్త ఆశలు చిగురించాయని భావిస్తున్న వేళ.. తాజాగా పార్టీ అధినేత జగన్ వైఖరిపై లోలోపల ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో జగన్ ఇంకా మారాలని సూచిస్తున్నారు. జగన్ మారితే తప్ప పార్టీ పరిస్థితి మారదని చెబుతున్నారు. రాష్ట్రంలో సొంత పార్టీ నేతలపై వరుస కేసులు, అరెస్టులతో పాటు పార్టీ నేతలపై వేధింపులు, దాడులపై కార్యాచరణ సిద్ధం చేయాల్సిన బాధ్యత పార్టీ అధినేత జగన్‌పై లేదా అని ప్రశ్నిస్తున్నారు.

కేవలం ప్రకటనలు, సమావేశాలకు పరిమితం కాకుండా.. బాధితులకు అండగా నిలిచేలా ప్రత్యక్ష పర్యటనతో భరోసా ఇవ్వాలని సూచిస్తున్నారు. అలాగే పార్టీ తరపున పిలుపునిచ్చిన ఆందోళన కార్యక్రమాలకు స్వయంగా జగనే దూరంగా ఉంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల రైతులు, వ్యవసాయ సమస్యలు, విద్యుత్ ఛార్జీల భారానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలకు దగ్గరయ్యేలా వైసీపీ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి.. ఆ పార్టీ నేతలందరూ కదిలి వచ్చారు. అయితే పార్టీ అధినేత జగన్ ఎక్కడా కనిపించలేదు.

### ఆందోళన కార్యక్రమాల్లో కనిపించకపోతే ఎలా?

తాడేపల్లి లేదా బెంగుళూరు అన్నట్లు ఉంటే రాష్ట్ర ప్రజలకు పార్టీ పట్ల ఎలా నమ్మకం కలుగుతుందని జగన్‌ను సొంత పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఏపిలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పెద్ద ఎత్తున ఆందోళనలకు పిలుపునిచ్చి పార్టీ కార్యక్రమాల్లో అధినేత పాల్గొనకపోవడం సరికాదని పెదవి విరుస్తున్నారు. ఇలా అయితే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని.. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో జగన్ స్వయంగా పాల్గొనాలని సూచిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాల్లో ఏదో ఒక జిల్లాలో ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారని గుర్తుచేస్తున్నారు. బాధుడే బాదుడు అంటూ చంద్రబాబు చేసిన వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక నినాదం రాష్ట్ర ప్రజల్లో బలంగా గుర్తు ఉండిపోయిందని వైసీపీ శ్రేణులు గుర్తుచేస్తున్నారు.అయితే మరికొందరు వైసీపీ నేతలు మాత్రం పార్టీ అధినేత జగన్ పార్టీ పిలుపునిచ్చే అధికార కార్యక్రమాలకు జగన్ దూరంగా ఉండటాన్ని సమర్థిస్తున్నారు. ఎప్పుడు ప్రజల్లోకి రావాలన్న విషయంలో ఆయన క్లారిటీకి ఉందని చెబుతున్నారు. సంక్రాంతి తర్వాత జగన్ ప్రజల్లోకి వెళ్లి పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతారని ధీమా వ్యక్తంచేస్తున్నారు.



# ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీ..

## -దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బాధితులు

**టి మీడియా, జనవరి 4,నిజామాబాద్ :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రవేట్ ఆసుపత్రుల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ హాస్పిటల్ బాధితుల సమితి సభ్యులు డిమాండ్ చేశారు. నగరంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్, మెడికల్ ల్యాబ్, స్కానింగ్ సెంటర్ల మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ హాస్పిటల్ బాధితుల సమితి ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రైవేట్ హాస్పిటల్స్ మాఫియా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈసందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ%ూ% నిజామాబాద్ నగరంలో కొన్ని ప్రైవేట్ హాస్పిటళ్లలో మెడికల్ ల్యాబ్, స్కానింగ్ మాఫియా నడుస్తుందని మండిపడ్డారు. కొంతమంది పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పల్లెల నుండి నగరానికి వైద్యం కోసం వస్తే కొంతమంది మాఫియా ధనార్జనే ధ్యేయంగా అవసరం లేని టెస్టులు రాస్తూ డబ్బులు దండుకుంటు న్నారని ఆరోపించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ మెడికల్, ల్యాబ్, స్కానింగ్ మాఫియాపై సంబంధిత ప్రభుత్వ శాఖ అధి కారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీకాంత్, హన్మాండ్లు (బుజ్జి), రాజ్ గణేష్, అజిగిరి రాకేష్, నల్ల నవీన్, సాయికుమార్, చంటి, సతీష్, నవీన్, మధు, ప్రశాంత్, సుజిత్, కళ్యాణ్, కృష్ణ, ప్రసాద్, అక్షయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు

## -టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు పరిశీలన

**టి మీడియా, జనవరి 4,తిరుపతి :** వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు చేస్తున్నామని, యాత్రికులు సంయమనంతో టోకెన్లు పొంది స్వామివారిని దర్శించుకోవాలని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. టిటిడి అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి రామచంద్ర పుష్కరిణి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో చైర్మన్ మాట్లాడుతూ.. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి తొమ్మిదవ తేదీ ఉదయం ఐదు గంటల నుంచి 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకోసం తిరుపతిలోని ఎనిమిది కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో నాలుగు కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తామని చెప్పారు. తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జనవరి 13 నుండి 19వరకు ఏ రోజుకా రోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసములలో మాత్రమే టోకెన్లు జారీ చేసేందుకు వీలుగా పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఎ ఎం.గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ ఎన్ మౌర్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేబుల్ టివి ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన దాదాపు రూ. ఐదు లక్షల విలువైన వెండి పాదుకలు, వెండి కిరీటం, వరదహస్తం, కఠి హస్తం మరికొన్ని ఆభరణాలను విరాళంగా చైర్మన్‌కు అందజేశారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



**టీ మీడియా, డిసెంబర్ 4, ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శబరిమల యాత్రకు వెళుతున్న అయ్యప్ప మాలదారులు ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరుతారు. ఇరుముడి కార్యక్రమ అన్నదాత బంగారు శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శ్రీధర్ గౌడ్ గాడి లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ మండల్ ప్రెసిడెంట్ రవి యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి మరియు పుర ప్రముఖులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 19 వ వార్డుకు చెందిన శాంతమ్మ మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఆంజనేయులు అందరూ కలిసి మరణించిన శాంతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఎజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఎజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook